మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :248 బుధవారం జూలై 1 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# నాగిరెడ్డిపల్లిలో...

# హాస్పిటల్ ఉన్న వైద్యులు మాత్రం ఉండరు

- నాగిరెడ్డిపల్లిగ్రామం లో పల్లె దవాఖాన నిరుపయోగంగా మారింది.
- అందుబాటులో హాస్పిటల్ ఉన్నప్పటికీ, ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడం లేదని ప్రజలు ఆవేదన.
- దవాఖానకు వెళ్లే రహదారి పూర్తిగా అధ్వాన్నంగా మారిందని గ్రామస్థులు వాపోతున్నారు.
- రోడ్డు బురదమయంగా మారడంతో రోగులు, గర్భిణీలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు.
- అంబులెన్స్ సైతం సకాలంలో చేరలేని పరిస్థితి ఉందని ప్రజలు ఆందోళన







కోహిర్, (మనప్రజాప్రతినిధి): కోహిర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో గత ప్రభుత్వం మంజూరు చేసిన పల్లె దవాఖాన ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దవాఖాన భవనం నిర్మించి అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడం లేదని వారు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు



చిన్నచిన్న అనారోగ్య సమస్యలకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు పేర్కొన్నారు. దవాఖానకు వెళ్లే రహదారి కూడా పూర్తిగా అధ్వాన్నంగా మారిందని గ్రామస్థులు వాపోతున్నారు. వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారడంతో రోగులు, గర్భిణీలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సైతం సకాలంలో చేరలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పల్లె దవాఖానలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, దవాఖానకు వెళ్లే రహదారిని వెంటనే మరమ్మతు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# ప్రజా ప్రతినిధి
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :248 బుధవారం జూలై 1 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## యంత్రాల చేతిలో భవిష్యత్....

## నిర్ణయాలు ఎవరివి...?



- కృత్రిమ మేధస్సుతో వేగంగా మారుతున్న ప్రపంచం
- సౌలభ్యాలతో పాటు పెరుగుతున్న కొత్త సందేహాలు
- మానవ నిర్ణయాలకు ప్రత్యామ్నాయమా... సహాయకమా?
- సాంకేతికతపై నియంత్రణే రేపటి సవాలు

**జూన్ 30 (మనప్రజాప్రతినిధి):** కృత్రిమ మేధస్సు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో వేగంగా విస్తరిస్తోంది. వైద్యం, విద్య, వ్యవసాయం, పరిశ్రమలు, బ్యాంకింగ్, రవాణా, సమాచార రంగాల్లో యంత్రాల పాత్ర రోజురోజుకూ పెరుగుతోంది. గంటల తరబడి పట్టే పనులను కేవలం కొన్ని క్షణాల్లో పూర్తి చేయడం, భారీ సమాచారాన్ని విశ్లేషించి నిర్ణయాలకు తోడ్పడడం వంటి సామర్థ్యంతో కృత్రిమ మేధస్సు కొత్త అవకాశాలకు తెరతీస్తోంది. అదే సమయంలో మనిషి పాత్ర భవిష్యత్తులో ఎలా ఉండబోతుందనే చర్చ కూడా ప్రారంభమైంది. యంత్రాలు సమాచారాన్ని విశ్లేషించి సూచనలు ఇవ్వగలవు. కానీ మనిషిలా ఆలోచించడం, పరిస్థితులను అర్థం చేసుకోవడం, నైతిక విలువలను పరిగణనలోకి తీసుకోవడం వాటి వల్ల సాధ్యం కాదు. ఉద్యోగ నియామకాలు, వైద్య చికిత్సలు, బ్యాంకు

2

## యాదగిరిగుట్ట అభివృద్ధికి కొత్త విధానాలు



- భూముల కేటాయింపునకు స్పష్టమైన పాలసీ
- టీటీడీ విధానాల అధ్యయనానికి ఆదేశం
- ఆలయ అభివృద్ధి పనులకు నిధుల మంజూరు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## ఏరోస్పేస్ రంగానికి తెలంగాణ కొత్త కేంద్రం

- వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు శ్రీకారం
- కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో ఆమోదం
- ప్రపంచ కంపెనీలకు ఉత్తమ్ ఆహ్వానం



2

## తెలంగాణలో భారీ పెట్టుబడులపై దృష్టి



- సీఎంతో సునీల్ భారతి మిత్తల్ భేటీ
- డేటా సెంటర్లు, కృత్రిమ మేధస్సుపై చర్చ
- హైదరాబాద్‌ను రెండో ప్రధాన కేంద్రంగా పరిశీలన

**హైదరాబాద్, జూన్ 30 (మనప్రజాప్రతినిధి):** ప్రముఖ పారిశ్రామికవేత్త, భారతి ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ సునీల్ భారతి మిత్తల్ మంగళవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లోని బోధి పావిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో పెట్టుబడుల విస్తరణ, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా రంగ సంస్కరణలు, భవిష్యత్ పారిశ్రామిక అవకాశాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు, పారదర్శక పాలన, వేగవంతమైన సంస్కరణలతో తెలంగాణ దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలను ముఖ్యమంత్రి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల సమగ్ర ఆధునికీకరణ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాలు అందించడం, ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దడం, పాలిటెక్నిక్ కళాశాలలను ఆధునీకరించడం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన మానవ వనరులను సిద్ధం చేయడంలో తెలంగాణ ముందంజలో ఉందని పేర్కొన్నారు. డిజిటల్ మౌలిక వసతుల రంగంలో తెలంగాణను

2

## తిరుమల హుండీకి రూ.5.63 కోట్ల ఆదాయం

- ఒక్కరోజులో 95 వేల మందికి పైగా దర్శనం
- 21 కంపార్ట్‌మెంట్లలో భక్తుల నిరీక్షణ
- లడ్డూ, అన్నప్రసాదాల పంపిణీ కొనసాగింపు



**తిరుమల, జూన్ 30 (మన ప్రజా ప్రతినిధి):** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తుండటంతో ఆలయంలో రద్దీ కొనసాగుతోంది. సోమవారం ఒక్కరోజే శ్రీవారి హుండీకి రూ. 5.63 కోట్ల ఆదాయం సమకూరినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వెల్లడించారు. అదే రోజు మొత్తం 95,498 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ కారణంగా తిరుమలలో ప్రస్తుతం 21 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 10 నుంచి 12 గంటల సమయం పడుతున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. వారాంతం ముగిసినప్పటికీ భక్తుల రాక తగ్గకపోవడంతో దర్శన ఏర్పాట్లు మరింత విస్తరించారు. సోమవారం 30,231 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణకట్టల్లో తలనీలాల సమర్పణ ప్రక్రియ సజావుగా సాగేందుకు టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రసాదాల పంపిణీ కూడా పెద్ద ఎత్తున కొనసాగింది. ఒక్కరోజులోనే 4.34 లక్షల లడ్డూ ప్రసాదాలను టీటీడీ

2


## ఖనిజ సంపదతో ఆదాయం పెంచాలి



**అమరావతి, జూన్ 30 (మనప్రజాప్రతినిధి):** రాష్ట్ర ఖనిజ సంపదను సమర్థవంతంగా వినియోగించి ఆదాయాన్ని పెంచే అవకాశాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో గనుల శాఖకు సంబంధించిన అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఖనిజ వనరులను విలువ జోడింపుతో వినియోగించి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఖనిజ సంపదపై మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు ఉన్న అవకాశాలను సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచ మార్కెట్లలో డిమాండ్, పెట్టుబడుల అవకాశాలు, పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. ఖనిజ రంగంలో ఆధునిక విధానాలను అమలు చేయాలని సూచించారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము వంటి విలువైన ఖనిజాలకు అంతర్జాతీయ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ ఖనిజాలను ముడి రూపంలో విక్రయించకుండా విలువ జోడించి పరిశ్రమల ద్వారా ఉత్పత్తులుగా మార్చితే రాష్ట్రానికి మరింత ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. దీనిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఖనిజ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు పారదర్శక విధానాలు అమలు చేయాలని, పరిశ్రమలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఖనిజ వనరుల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఖనిజ సంపదను భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగించాలన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో గనుల రంగం కీలక పాత్ర పోషిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఖనిజ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రభుత్వ ఆదాయం కూడా గణనీయంగా

# యంత్రాల చేతిలో భవిష్యత్? నిర్ణయాలు ఎవరివి..?

మెదటి పేజీ తరువాయి



రుణాలు, న్యాయపరమైన అంశాలు వంటి కీలక నిర్ణయాల్లో పూర్తిగా యంత్రాలపై ఆధారపడటం వల్ల పొరపాట్లు జరిగితే బాధ్యత ఎవరిదనే ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. అందుకే తుది నిర్ణయాల్లో మానవ జోక్యం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. కృత్రిమ మేధస్సు ప్రభావంతో కొన్ని సంప్రదాయ ఉద్యోగాలు తగ్గే అవకాశమున్నా, కొత్త నైపుణ్యాలు కలిగిన వారికి విస్తృత అవకాశాలు ఏర్పడుతున్నాయి. యంత్రాలతో కలిసి పనిచేసే సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన, సమస్యలను విశ్లేషించే నైపుణ్యం కలిగిన వారికే భవిష్యత్తులో ఎక్కువ అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే విద్యా వ్యవస్థ కూడా మారుతున్న అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు కృత్రిమ మేధస్సు ద్వారా నకిలీ చిత్రాలు, వీడియోలు, తప్పుడు సమాచారం సృష్టించడం సులభమవుతోంది. దీంతో తప్పుడు ప్రచారం, సైబర్ నేరాలు, వ్యక్తిగత గోప్యతకు ముప్పు వంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, దాని వినియోగంపై చట్టాలు, నియంత్రణ వ్యవస్థలు కూడా అంతే వేగంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. యంత్రాలు మనిషి జీవితాన్ని సులభతరం చేయడానికి రూపొందించబడ్డాయి కానీ, మనిషి స్థానాన్ని పూర్తిగా భర్తీ చేయడానికి కాదు. కృత్రిమ మేధస్సు సామర్థ్యాలను సద్వినియోగం చేసుకుంటూనే మానవ విలువలు, బాధ్యత, పారదర్శకత, నైతికతను కాపాడుకోవడం అత్యంత అవసరం. సాంకేతికత మనిషి అభివృద్ధికి తోడ్పడాలి తప్ప, మనిషి నిర్ణయాలపై ఆధిపత్యం చెలాయించే స్థాయికి చేరకూడదు. అదే సమతుల్య అభివృద్ధికి, సురక్షిత భవిష్యత్తుకు నిజమైన మార్గం.

# యాదగిరిగుట్ట అభివృద్ధికి కొత్త విధానాలు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జూన్ 30 (మన ప్రజాప్రతినిధి): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో వివిధ మఠాలు, ధార్మిక సంస్థలకు భూముల కేటాయింపునకు స్పష్టమైన విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దేవస్థానం భూముల యాజమాన్య హక్కులు పూర్తిగా ఆలయానికే ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంగళవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భూముల కేటాయింపులో తిరుమల తిరుపతి దేవస్థానం అమలు చేస్తున్న విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్‌కు మార్కెట్ ధర ప్రకారం భూమిని కేటాయించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్‌లో భూముల కేటాయింపులో పారదర్శకత, ఏకరీతి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. గుట్టపై అతిథి గృహాల నిర్మాణానికి ముందుకు వచ్చే దాతలు, సంస్థల జాబితాను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. అతిథి గృహాల నిర్మాణంలో కూడా టీటీడీ విధానాన్ని అనుసరించి దశలవారీగా అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. కుల సంఘాలకు స్థలాల కేటాయింపుపైనా స్పష్టమైన నిబంధనలతో కూడిన విధానాన్ని రూపొందించాలని చెప్పారు. ఆలయ పరిధిలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూ సేకరణకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి ఇంజనీర్ల కమిటీ సమర్పించిన నివేదికను సమగ్రంగా పరిశీలించి వారంలోగా తుది నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. యాదగిరిగుట్టను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్య విధానంలో పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటకులను ఆకర్షించే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డి, ఎంపీలు కిరణ్ చామల, రఘువీర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, దేవాదాయ, ఆర్థిక శాఖ అధికారులు, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అధికారులు పాల్గొన్నారు. యాదగిరిగుట్టను దేశంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని సమావేశంలో వెల్లడించారు.

# తెలంగాణలో భారీ పెట్టుబడులపై దృష్టి

మెదటి పేజీ తరువాయి



ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో చందన్‌వెల్లి డేటా సెంటర్ ప్రాజెక్టును వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. అలాగే రాష్ట్రంలో భారీ స్థాయి సమీకృత డేటా సెంటర్, కృత్రిమ మేధస్సు మౌలిక వసతుల క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని భారతి ఎంటర్‌ప్రైజెస్‌ను ఆహ్వానించారు. హైదరాబాద్‌లో డిజిటల్ సేవలు, క్లౌడ్, సైబర్ భద్రత, కృత్రిమ మేధస్సు రంగాల్లో కార్యకలాపాలను మరింత విస్తరించాలని సూచించారు. భవిష్యత్ పెట్టుబడులకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వంతో సమన్వయం కోసం భారతి ఎంటర్‌ప్రైజెస్ తరఫున ఒక సీనియర్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు. పెట్టుబడుల అమలులో ఎదురయ్యే సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి కల్పన, సాంకేతిక రంగాల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సునీల్ భారతి మిత్తల్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆధునిక సాంకేతిక కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థులకు భారతి ఎయిర్‌టెల్ ఫౌండేషన్ ద్వారా స్కాలర్‌షిప్‌లు అందజేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను ఎయిర్‌టెల్ రెండో ప్రధాన కార్యాలయంగా పరిశీలిస్తున్నామని, తెలంగాణలో డేటా సెంటర్ల సామర్థ్యాన్ని మరింత పెంచడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఫైబర్ కనెక్టివిటీని బలోపేతం చేసేందుకు సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణలో సమాచార సాంకేతిక, డిజిటల్ మౌలిక వసతులు, కృత్రిమ మేధస్సు, విద్యా రంగాల్లో ప్రభుత్వ–పరిశ్రమల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థికాభివృద్ధితో పాటు యువతకు విస్తృత ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని ఇరువర్గాలు అభిప్రాయపడ్డాయి. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు కూడా పాల్గొన్నారు.

# ఏరోస్పేస్ రంగానికి తెలంగాణ కొత్త కేంద్రం

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జూన్ 30 (మన ప్రజాప్రతినిధి): తెలంగాణను దేశంలోనే అగ్రగామి ఏరోస్పేస్, రక్షణ ఉత్పత్తుల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఏరోమార్ట్ హైదరాబాద్2026' సదస్సులో ప్రారంభోపన్యాసం చేసిన ఆయన, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు. ప్రపంచ ఏరోస్పేస్ సంస్థలు తెలంగాణలో తమ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ వరంగల్ విమానాశ్రయానికి వచ్చే నెలలో శంకుస్థాపన చేసే అవకాశం ఉందన్నారు. ఆదిలాబాద్‌లో పౌర, సైనిక విమానయాన అవసరాలకు అనువుగా కొత్త విమానాశ్రయం అభివృద్ధి చేస్తామని తెలిపారు. కొత్తగూడెంలో మరో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలోనే తుది అనుమతి లభించే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ మూడు విమానాశ్రయాలు రాష్ట్రంలో విమానయాన, పారిశ్రామిక రంగాలకు కొత్త ఊపునిస్తాయని పేర్కొన్నారు. తాను భారత వైమానిక దళంలో యుద్ధ విమాన పైలట్‌గా పనిచేసిన అనుభవంతో ఏరోస్పేస్ రంగం ప్రాముఖ్యతను బాగా అర్థం చేసుకున్నానని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అత్యంత కచ్చితత్వం, నాణ్యతకు ఈ రంగంలో అత్యంత ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. తెలంగాణలో ప్రస్తుతం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, స్పెయిన్, ఇటలీ, జపాన్, ఇజ్రాయెల్, కెనడా వంటి దేశాలకు చెందిన ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెట్టి ప్రపంచ స్థాయి ఉత్పత్తులను తయారు చేస్తున్నాయని వివరించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే అమెరికా అధ్యక్షుడి హెలికాప్టర్ క్యాబిన్లు, అపాచీ హెలికాప్టర్ భాగాలు, ఎఫ్–16 యుద్ధ విమాన రెక్కలు, అత్యాధునిక విమాన ఇంజిన్ భాగాలు తయారవుతున్నాయని మంత్రి తెలిపారు. స్పెయిన్‌కు చెందిన ఐటీపీ ఏరో, కెనడాకు చెందిన ఎఫ్‌టీజీ ఏరోస్పేస్ వంటి అంతర్జాతీయ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్రానికి పెరుగుతున్న విశ్వసనీయతకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక ఏరోస్పేస్ పారిశ్రామిక మండలాలు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, బలమైన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వ్యవస్థ అందుబాటులో ఉందన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ గత కొన్నేళ్లుగా దాదాపు 30 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత ఏడాది ఈ రంగానికి చెందిన ఎగుమతులు 103 శాతం పెరిగి తొలిసారిగా ఔషధ రంగ ఎగుమతులను అధిగమించాయని వెల్లడించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాల ద్వారా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య సిబ్బందిని ప్రభుత్వం తయారు చేస్తోందని వివరించారు. ప్రపంచ ఏరోస్పేస్ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తుందని, ప్రజాప్రతినిధులు నుంచి అధికార యంత్రాంగం వరకు పరిశ్రమలకు పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణ పరిశ్రమలు అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో మరింత కీలక పాత్ర పోషించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.






# తిరుమల హుండీకి రూ.5.63 కోట్ల ఆదాయం

మెదటి పేజీ తరువాయి



విక్రయించింది. భక్తుల అవసరాలకు అనుగుణంగా లడ్డూల తయారీ, పంపిణీ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుం టున్నారు. అన్నప్రసాద భవనాల్లో 2.58 లక్షల మంది భక్తులకు ఉచిత భోజన సదుపాయం కల్పించినట్లు టీటీడీ తెలిపింది. భక్తులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తికి అన్నప్రసాదం అందించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు కొనసాగు తున్నాయి. అదేవిధంగా తిరుమలలో వైద్య సేవలు కూడా నిరంతరం అందుబాటులో ఉంచారు. సోమవారం 3,172 మంది భక్తులకు వైద్య సేవలు అందించినట్లు టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ దృష్ట్యా దర్శనం, వసతి, ప్రసాదం, వైద్యం తదితర అన్ని సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

# ప్రమాదవశాత్తు నీటి కొలనులో పడి మహిళా మృతి


మన ప్రజాప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండలం, మొండికుంట సమీపంలోని గుర్రాల నర్సిరెడ్డి వ్యవసాయ నీటి కొలనులో చిన్నరామంచర్ల గ్రామానికి చెందిన గుండా వాణి (33),భర్త ఉపేందర్,కురుమ కులస్థరాలు,వ్యవసాయదారురాలు,నీటి కొలనులో పడిన మేకను బయటకు తీసే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు నీటి కొలనులో జారి పడింది. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందింది.సమాచారం అందుకున్న వెంటనే బచ్చన్నపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి,పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట ఎస్సై మాట్లాడుతూ ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నాము. ప్రజలు నీటి కొలనులు, చెరువులు,కాలువలు మరియు ఇతర నీటి వనరుల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితుల్లో ఒంటరిగా నీటిలో దిగరాదని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

# సూరారం గ్రామంలో షబ్బీర్ మియా మృతికి నివాళులర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్



సదాశివపేట// (మన ప్రజాప్రతినిధి): సదాశివపేట మండలంలోని సూరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నజీర్ పటేల్ తండ్రి షబ్బీర్ మియా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్ సూరారం గ్రామానికి వెళ్లి వారి స్వగృహంలో షబ్బీర్ మియా పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నజీర్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ విటల్, వార్డు సభ్యులు ఇలియాజ్, అంతయ్య, యాదుల్, మన్నె రాములు, మన్నె సత్తయ్య, యూసుఫొద్దీన్, తుల్జయ, మొగులయ్య గౌడ్, సంతోష్, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు

# సదాశివపేట పట్టణంలో 16వ వార్డ్ గొల్ల కేరి లో కౌన్సిలర్ శ్రీమతి శ్రీ కొత్తగొల్ల లావణ్య చంద్రశేఖర్ ఆధ్వర్యంలో [సార్ స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ] కార్యక్రమం జరిగింది



సదాశివపేట//(మనప్రజాప్రతినిధి ):మంగళ వారం రోజు 16వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి శ్రీ కొత్తగొల్ల లావణ్య చంద్రశేఖర్ ఆధ్వర్యంలో (సార్ స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ చంద్రశేఖర్ కమిషనర్ శివాజీ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ సార్ ఫామ్ పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఇంటికి బ్లాక్ బ్లా పంపిణీ చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ ,కేపీస్,అధికార యూనియన్ అధ్యక్షులు శ్రీ కొత్తగొల్ల చంద్రశేఖర్ మరియు బ్లాక్ నరేష్ సందీప్ బ్లా యాదగిరి కిరణ్ శివలింగం మరియు మాజీ పట్టణ అధ్యక్షులు మనపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాగరాజు గౌడ్ కౌన్సిలర్ సజ్జి బాయ్ వార్డ్ కాంగ్రెస్ నాయకులు సున్నం కృష్ణ గారెల సంతోష్ బిరేష్ పెద్ద పెంటయ్య పెంటయ్య యాదవ్ కొత్తగొల్ల నరసింహులు,శ్రీశైలం,యాదవ్ పెద్దగోల్ల,సురేష్, గొల్లకేరి ఆరిఫ్,ఆరెకటిక ఆకాష్,కొత్త గొల్ల కాంతు ,మరియు వార్డ్ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# నర్సాపూర్ అక్షర టెక్నో, గిరి దీపం, డాన్ బాస్కో, ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవలి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక: నర్సాపూర్ అక్షర టెక్నో, గిరీ దీపం, డాన్ బాస్కో, ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవలి యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ పర్మిషన్స్ లేకుండా బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్నారని ఎంఇఓ గారికి వినతి పత్రం అందించిన యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్



అన్నారు ఈ సందర్భంగా ఆయన నర్సాపూర్ మండల కేంద్రంలో ఉన్న పలు ప్రైవేట్ స్కూల్స్ పర్యవేక్షణ చేసి జగన్ మాట్లాడుతూ....... నర్సాపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రతి ప్రైవేట్ స్కూల్స్ పర్మిషన్ లేకుండా ఒక గదిలో స్కూల్ ఆవరణలోని బుక్స్ బ్యాగులు అమ్ముతున్నారని ఆయన అన్నారు. ఒక విద్యార్థి నుంచి వేలకు వేలు ఫీజులు తీసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు ఆట స్థలాలు లేకుండా పర్మిషన్స్ ఎలా వచ్చాయని ఆయన అన్నారు స్కూల్ పేరు అడ్రసు లేకుండా నర్సాపూర్లో బస్సులు తిరుగుతున్న ఆర్టిఏ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు లేనిపక్షంలో ఇక్కడికి అక్కడ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు రాజు, వేణు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వార్డు సభ్యుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు,మరియు రాష్ట్ర అధ్యక్షులు అందే బీరన్న,అతికం రాజశేఖర్ గౌడ్,సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలలో అవలంబించిన విధంగా వార్డు సభ్యులకు గౌరవ వేతనం మూడు వేలు, ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ లు ఇరవై ఐదు లక్షలు,చనిపోయిన వార్డు సభ్యులకు నష్టపరిహారం ఇరవై లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధికి నిరంతరం ఎంతో గాను కృషి చేస్తున్నారని ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుముల నవీన్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి సందగిరి వెంకటేష్,ఆంజనేయులు,రాష్ట్రాధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్,రాష్ట్ర నాయకులు గంగాధర్,గంగజమున, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణపల్లి అంజయ్య పదవి విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజక వర్గం.శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో గతంలో పనిచేసి మంగళవారం రోజున శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ దేవాలయంలో ఎలక్ట్రికల్ సహాయ ఇంజనీర్ బ్రాహ్మణపల్లి అంజయ్య,పదవి విరమణ పొందిన సందర్భంగా,ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో అర్చకులు మరియు సిబ్బంది వారికి సన్మానం చేయడం జరిగింది.బ్రాహ్మణపల్లి అంజయ్య,శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ఎలక్ట్రిషన్ గా ఉద్యోగంలో చేరి, అనంతరం సహాయ ఇంజనీర్ గా పదోన్నతి పొంది ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కురవి వీరభద్రస్వామి దేవాలయంలో కొన్ని రోజులు విధులు నిర్వహించి 2024 వ సంవత్సరంలో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి బదిలీపై వెళ్లి ఈరోజు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా కొమురవెల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్,ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పడిగన్న గారి ఆంజనేయులు,వేద పండితులు శబరిషన్,మధుసూదన్ శర్మ,ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది దేశపతి శంకర్ శర్మ, సందీప్,విజయకుమార్,కనకయ్య,హైమత్,తదితరులు పాల్గొన్నారు.

# రేజింతల్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన వైభవం



సదాశివపేట మండల రిపోర్టర్ జూన్ 30 (మన ప్రజా ప్రతినిధి ):సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ఎమ్మెల్యే గారు ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడిల ఆశిక్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ ,మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ మల్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీధరెడ్డి మాజీ ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి గ్రామ పెద్దలు గడిలకృష్ణారెడ్డి నారాయణరెడ్డి రాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకర్ రెడ్డి వీరేందరరెడ్డి నర్సింలు భాస్కర్ రెడ్డి సంయుద్దీన్ బిక్షపతి గోపాల్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం దాటిన పల్స్ పోలియో లక్ష్యం డీఎంహెచ్ఓ డాక్టర్ జి. ఎంజేలా అల్ఫ్రెడ్



మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల జూన్ ,30:రాజన్న సిరిసిల్ల జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. మూడో రోజు నిర్వహించిన ఇంటింటి సర్వేలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 43,357 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, 105 శాతం లక్ష్యాన్ని అధిగమించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ జి. ఎంజేలా అల్ఫ్రెడ్ ప్రకటించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్వయంగా ఇంటింటి సర్వేను పరిశీలించిన ఆయన, క్షేత్రస్థాయి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 419 ప్రత్యేక బృందాలు ప్రతీ ఇంటిని సందర్శించి 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించాయి. గత రెండు రోజుల్లో పోలియో చుక్కలు వేయించుకోని మిగిలిన పిల్లలందరికీ మూడో రోజు టీకాలు అందించి 105% విజయవంతం చేశారు.ఒక్క చిన్నారి కూడా మిగిలిపోవద్దు: దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం తప్పనిసరి అని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఒక్కరు కూడా మిగిలిపోకుండా చూడాలని ఫీల్డ్ సిబ్బందిని ఆదేశించారు.వారానికి రెండు రోజులు 'డ్రై డే': జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాకాలం నేపథ్యంలో ప్రతి మంగళవారం, శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దోమలు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలంతా ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామ పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్, వీసీసీఎం ,నవీన మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లు పూర్తి..



మన ప్రజా ప్రతినిధి తొగుట జూన్ 30:తొగుట వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చెరుకు విజయ్ (అమర్) రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని విక్రయించేలా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని అభినందించారు. తొగుట మండల వ్యాప్తంగా ఐకేపీ ద్వారా వడ్లు 2829 మంది రైతుల ద్వారా 116537.60 క్వింటాళ్ల ధాన్యం, పిఏ సిఎస్ కాన్గల్ ద్వారా 1279 రైతుల నుండి 55149.60 క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందన్నారు..అదే విధంగా పిఏ సిఎస్ కాన్గల్ ద్వారా 746 రైతుల నుండి 9521.50 క్వింటాళ్ల పొద్దుతిరుగుడు,730 మంది రైతుల ద్వారా 29686 క్వింటాళ్ల మక్కజొన్న పంటను సేకరించడం జరిగిందన్నారు. కొనుగోలు అనంతరం రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో సహకరించిన జిల్లా యంత్రాంగం కి కృతజ్ఞతలు తెలియజేశారు. ధాన్యం కొనుగోళ్లలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్థానిక తహశీల్దార్ నబిద్ హుస్సేన్,ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ హరికృష్ణ రెడ్డి ప్రత్యేక చొరవ తో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని అన్నారు.. పూర్తి స్థాయిలో పనిచేసిన కో అపరేటివ్ సీఈఓ గంగారెడ్డి, స్థానిక సర్పంచ్ లు, కో ఆపరేటివ్ సిబ్బంది స్వామి, శేఖర్,అధికారులు,మార్కెట్ సిబ్బంది,ఐకేపీ సిబ్బంది, మహిళ సమాఖ్య సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఏపిఎం బాబురావు,సీసీ లు రజినీ, భాస్కర్,దాస్, హమాలీ కార్మికులు కనకయ్య,గణేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను రద్దు చేయాలి

-ఖరీఫ్ సీజన్లో విత్తనాలు . ఎరువులు ప్రభుత్వమే సబ్సిడీ ద్వారా పంపిణీ చేయాలి. -వి . బి . జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలి




ప్రజాప్రతినిధి//మోతే జూన్ 30: మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తాసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు. జిల్లా సహాయ కార్యదర్శి కోట మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, కల్తీ విత్తనాలు . ఎరువులు మందులను అరికట్టాలని. రైతులకు రైతు భరోసా ఖాతాలో జమ చేయాలని. రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని గత సంవత్సరం యూరప్ ద్వారా ఇవ్వడంతో రైతాంగం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. తిరిగి అలాంటి సమస్యలు పునరావత్వం కాకుండా ఉండాలంటే తక్షణమే యూరప్ ను రద్దు చేయాలి. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కోట్లాదిమంది కార్మికులకు మరణశాస్త్రం రాసింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చి గ్రామీణ ఉపాధి హామీ కూలీలను జీవించే హక్కు లేకుండా ప్రజల హక్కులను కాల రాస్తుంది. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పొడపంగి ముత్తయ్య. ఉప సర్పంచ్ ఎస్.కె హైమద్ బాబా, ఏఐకేఎంఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్రబోయిన లింగయ్య కార్యదర్శి నిమ్మల మల్లయ్య. మోత్కూరి వీరాచారి. అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి. కుడిదల లింగయ్య. జెల వెంకన్న. ఆవులు ఎలమంచి. బాలాజీ. లింగ. వేల్పుల లింగయ్య. ఎర్రబోయిన ఎంకన్న. కొంచెం ఇదయ్య. దాసరి వీరన్న. నరసయ్య. అడపు వెంకన్న. ఎర్రబోయిన పుల్లయ్య. నాగరాజు. సౌదయ్య. కొడదల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు

-ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి
-రూ.2.15 కోట్లతో ఇందుకూరు - కొత్తవీధి బీటీ రహదారి పనులకు శంకుస్థాపన



దేవీపట్నం జూన్ 30 ప్రజాప్రతినిధి:గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు. వాటి సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీపడకుండా పనిచేస్తోంది అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి స్పష్టం చేశారు. సోమవారం దేవీపట్నం మండలంలో మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ.2.15 కోట్ల భారీ వ్యయంతో నూతనంగా మంజూరైన ఇందుకూరు నుండి కొత్తవీధి గ్రామాల మధ్య 4.021 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణ పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి, ఘనంగా శంకుస్థాపన చేశారు. నాణ్యతా ప్రమాణాలతో రహదారుల నిర్మాణంఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ.. ఈ రహదారి నిర్మాణాన్ని ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ పి ఐ యు శాఖ ద్వారా చేపట్టనున్నట్లు వెల్లడించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో కూటమి శ్రేణులు చొరవ తీసుకుని, ఎస్టిమేషన్ నిబంధనల ప్రకారం పూర్తి నాణ్యతతో జరిగేలా దగ్గరుండి పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సకాలంలో, నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, జనసేన మండల అధ్యక్షులు చారుపు వెంకటరాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు,మాజీ సర్పంచ్ తుర్రం బుల్లి దొర ,మాజీ మండల అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు, పార్లమెంట్ ఉపాధి కారం పోశమ్మ, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేలంగి రాంబాబు, బిజెపి కార్యదర్శి అయినాల వెంకటేశ్వర్లు , దేవిపట్నం సర్పంచ్ కుంజం రాజమణి ,ఏఎంసి డైరెక్టర్ జొన్నల రాంబాబు, బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు తిరుమూర్తులు, ముచ్చు నాగేశ్వరరావు,నీటి సంఘం అధ్యక్షులు చవలం రామకృష్ణ దొర, ఎస్టీ సెల్ కార్యదర్శి మిర్తివాడ వీరబాబు ,మాజీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ,తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్ , గ్రామ కమిటీ ప్రెసిడెంట్ వాసు, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ పోతుల వాసు,గ్రామ కమిటీ సెక్రెటరీ ముచ్చు బాబురావు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై వరి విత్తనాల పంపిణీ ప్రారంభం



దేవీపట్నం, జూన్ 30 ప్రజాప్రతినిధి న్యూస్ :మండలంలోని గిరిజన రైతులు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం దేవీపట్నం మండల పరిధిలోని ఇందుకూరుపేట, శరభవరం రైతు సేవా కేంద్రాలలో గిరిజన రైతులకు 90 శాతం భారీ రాయితీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రాయుడు ఆధ్వర్యంలో ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంఈ సందర్భంగా నాయకులు గోళ్ళ చంటిబాబు, రాయుడు మాట్లాడుతూ. గిరిజన ప్రాంతాల్లోని రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే 90 శాతం రాయితీతో వరి విత్తనాలను అందిస్తున్నామని, అర్హులైన గిరిజన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుత కూటమి పాలనలో ప్రతి ఒక్క రైతు ముఖంలోనూ ఆనందం చూడటమే మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. అని అన్నారు. ఈ కార్యక్రమంలోసొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,మార్కెట్ యాడ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ,మాజీ మండల అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రేలంగి రాంబాబు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు అడబాల వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, ఐటీడీపీ కార్యదర్శి తాళ్లూరి కుటుంబ రెడ్డి, మండల యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ మడకం శ్రీనివాస్, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ చెక్కల బురయ్య, సెక్రటరీ జోగి కాసు, యూనిట్ కో ఇన్చార్జి కొమరం నాగు, బూత్ ఇంచార్జ్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు తుర్రం పెంటన్నదొర, తాతాజీ మహిళా నాయకులు కుమారి మరియు వ్యవసాయ మండల అధికారి ఏవో వెంకటేశ్వర్లు,హేమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి



ప్రజాప్రతినిధి//మోతె, జూన్ 30: ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాలు, యూనిఫారాలు, రవాణా, ప్రత్యేక కోచింగ్‌ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని బీఆర్ఎస్ యువజన నాయకుడు కాంపటి దిలీప్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచడం వల్ల మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. అదనపు ఫీజుల పేరుతో తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలలపై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లను పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచితంగా కేటాయించే నిబంధనను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు ఉచిత విద్య అందేలా ప్రభుత్వం పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, విద్యార్థుల తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని కాంపటి దిలీప్ కుమార్ డిమాండ్ చేశారు. విద్య ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కు అని, అది వ్యాపార వస్తువుగా మారకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# భయంకరంగా మారిన మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల



సదాశివపేటజూన్ 30: సదాశివ పేట పట్టణం లోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో ఒకే వర్షానికి ప్రహరీ గోడ లోపల భారీగా వర్షపు నీరు నిల్వ ఉండడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ఆవరణ మొత్తం నీటితో నిండిపోవడంతో తరగతి గదులకు వెళ్లడం కూడా కష్టంగా మారింది. అలాగే పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. తరగతి గదుల్లో విద్యార్థినులకు సరిపడా టేబుళ్లు, బెంచీలు లేకపోవడంతో నేలపైనే కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు

# జవహర్ నగర్, దమ్మాయిగూడ జేఏసీల భేటి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :రాంకీ చెత్త డంపింగ్ యార్డు తొలగింపే లక్ష్యంగా భవిష్యత్ కార్యచరణకు అంగీకారంరెండు జేఏసీల కరపత్రాల ఆవిష్కరణ.జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం.రాంకీ చెత్త డంపింగ్ యార్డు తొలగింపే లక్ష్యంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ మరియు యాంటి డంపింగ్ యార్డు దమ్మాయిగూడ జేఏసీ నేతల భవిష్యత్ కార్యచణకు అంగీకారం కుదిరిందని రెండు పోరాట కమిటీలకు చెందిన చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ డాక్టర్ శంకర్ నారాయణ స్పష్టం చేశారు. 2026, జూన్-29, మంగళవారం రోజు కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలోగల బీజేఆర్ నగర్, నీలం రాంచద్రయ్య భవనంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ అధ్యక్షతన కో కన్వీనర్స్, కమిటీ సభ్యుల అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సలహాదారు ఆర్ నర్సింహ్మా గౌడ్, ఎస్.కె.మీరా, కోశాధికారి పి.శివబాబు, కో కన్వీనర్స్ గడ్డం సదానందం, టి.శంకర్, టి.శివన్నారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు మేక లలిత యాదవ్, ఎ.సుబ్రమణ్యం, గొడుగు వేణు, బిర్రు యాకస్వామి, మహ్మద్ పాషామీయా, వై.మల్లేష్, వి.ప్రవీణ్, అనంతలక్ష్మి, పెర్క సునీత, టియుజేఏసి చర్చల చంద్రన్న ప్రసాద్ మరియు సభ్యులు సిహెచ్ మాదవరెడ్డి, సైయద్ అబ్బు, కర్రె సత్యనారాయణ, లక్ష్మీ బాయ్, రాణి, జె.ఇంద్ర పై సమావేశంలో పాల్గొన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా దమ్మాయిగూడ జేఏసి:16 లక్షల మంది ప్రజలు వాయు కాలుష్య, నీటి కలుషితము, వివిధ అనారోగ్య సమస్యలతోపాటు పర్యావరణ ద్వంసంపై దమ్మాయిగూడ జేఏసీ నేతలైన కన్వీనర్ డాక్టర్ బి.శంకర్ నారాయణన్, కో కన్వీనర్స్ యం. సమ్మిరెడ్డి, ఎ.సంజీవరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా జవహర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ సమావేశానికి హాజరై ప్రసంగించారు. 2016 నుండి తాము దమ్మాయిగూడ జేఏసి తరపున చేసిన న్యాయ పోరాటాన్ని వివరించారు. ప్రస్తుతం ప్రజల ప్రాణాలతోపాటు రాబోయే తరానికి మంచి గాలీ, నీరు, పర్యావరణం అందించాల్సిన బాధ్యత బాదిత ప్రాంతాల్లో ప్రశ్నించి, పోరాడే శక్తులతోపాటు కీసర, శామీర్ పేట, యాప్రాల్, కాప్రా, ఘట్ కేసర్, దమ్మాయిగూడ మండలాల ప్రజలపై ఉందని గుర్తుచేశారు. ప్రస్తుతం జవహర్ నగర్ జేఏసీ, దమ్మాయిగూడ జేఏసీలు సమిష్టిగా డంపింగ్ యార్డు ఎత్తివేసేంతవరకు ఐక్యంగా కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఇకమీదట జవహర్ నగర్ జేఏసి తో దమ్మాయిగూడ జేఏసీ కలిసి పనిచేయడానికి హర్షాతిరేకాల మధ్య తమ సంసిద్ధతను తెలియజేశారు. భవిష్యత్ కార్యచరణకు అంగీకారం:డంపింగ్ యార్డుకు తాజ చెత్తను తరలించడాన్ని వెంటనే నిలిపివేసి, బయోమైనింగ్ వెంటనే ప్రారంభించాలని, మురుగునీటి ప్రవాహాన్ని అడ్డుకొని,బాదిత ప్రజలకు ఉచిత మంచినీటి, వైద్యసేవ సౌకర్యాలు కల్పించి,దుర్వాసనలు అరికట్టాలని, డంపింగ్ యార్డు మూసివేత వల్ల నగరంలో తలెత్తే చెత్త సంక్షోభం రాకుండా ఉండేందుకు జీహెచ్ఎంసీ తక్షణమే వికేంద్రీకరణ వ్యర్థాల ప్రాసెసింగ్, ప్రత్యమ్నాయ సైట్లను ఎర్పాటు చేసి, ఎస్.డబ్ల్యూ.ఎం. రూల్స్ 2016 మూసివేసిన తర్వాత కనీసం 15 సంవత్సరాల పాటు పోస్ట్, క్లోజర్ మానిటరింగ్ చేపట్టాలని తదితర డిమాండ్లతో భవిష్యత్ కార్యచరణకు రెండు సంస్థలు త్వరలో మరోసారి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించుకోవడం జరిగింది.

# సిరిసిల్లలో ఆహార భద్రత గాల్లో దీపమేనా..? స్వీట్ హౌస్ స్నాక్స్‌లో బల్లి కలకలం..!



మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్లజూన్, 30:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ లోపం మరోసారి బట్టబయలైంది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన పానీపూరి ఉదంతం మరువక ముందే, సిరిసిల్ల పట్టణంలో మరో ఘోర నిర్లక్ష్యం వెలుగుచూసింది. పట్టణంలోని ప్రముఖ 'బాలాజీ స్వీట్ హౌస్' లో లభించిన ఆహార పదార్థాలలో చనిపోయిన బల్లి కనిపించడం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది.ఘటన వివరాల్లోకి వెళ్తే..సిరిసిల్ల పట్టణానికి చెందిన చందు అనే వినియోగదారుడు తన పిల్లల కోసం బాలాజీ స్వీట్ హౌస్‌లో బోంది కార, రింగ్స్, గాటు వంటి స్నాక్స్ కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి ప్యాకెట్ విప్పి చూడగా, ఆ తినుబండారాల మధ్య చనిపోయిన బల్లి కనిపించడంతో సదరు వినియోగదారుడు ఒక్కసారిగా కంగుతిన్నాడు.వినియోగదారుడిపై యజమాని దురుసుతనంపిల్లల ప్రాణాలతో ముడిపడి ఉన్న విషయాన్ని ప్రశ్నించేందుకు బాధితుడు సదరు దుకాణానికి వెళ్లగా, అక్కడ యజమాని, సిబ్బంది నుండి దారుణమైన సమాధానం ఎదురైంది. కనీసం తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పాల్సింది పోయి.. "ఇంకో కిలో ఎక్కువ తీసుకోపో" అంటూ బాధ్యతారాహిత్యంగా, దురుసుగా ప్రవర్తించారని బాధితుడు చందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు."తప్పు సరిదిద్దుకోవాల్సింది పోయి, యజమాని అంత నిర్లక్ష్యంగా మాట్లాడటం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ఠ. వినియోగదారుల ప్రాణాలంటే వీరికి లెక్క లేకుండా పోయింది." - స్థానిక బాధితుడుఅధికారుల పర్యవేక్షణ శూన్యం.. ప్రజల ఆగ్రహంఇటీవలే జిల్లాలో జరిగిన పానీపూరి ఘటనపై ప్రజలు ఇంకా భయాందోళనల నుండి తేరుకోకముందే, ఇలాంటి ఘటనలు పునరావృతం కావడంపై పట్టణవాసులు తీవ్రంగా మండిపడుతున్నారు. అసలు పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా? లేక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా? అంటూ బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు.హోటళ్లు, స్వీట్ హౌస్‌లలో కనీస పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోయినా అధికారులు తనిఖీలు చేపట్టకపోవడం వల్లే, వ్యాపారులు ఇంతలా బరితెగించి వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, సదరు బాలాజీ స్వీట్ హౌస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని హోటళ్లు, స్వీట్ షాపుల్లో నిరంతర తనిఖీలు నిర్వహించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

# సి సి డ్రైన్ పనులకు శంకుస్థాపన కోహీర్ మండలం కొత్తూరు (డి) గ్రామం



కోహీర్ మండలం కొత్తూరు (డి) గ్రామంలో రూ.9 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు గౌరవ ఎమ్మెల్యే శ్రీ కొనింటి మాణిక్ రావు గారు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,గ్రామ సర్పంచ్ మాణిక్ ప్రభు , ఉప సర్పంచ్ ఆనంద్, బోయినీ నర్సింలు ,గారితో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది అనంతరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే గారు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు మరియు కేంద్ర నిర్వహణను పరిశీలించారు. విధులకు గైర్హాజరైన అంగన్వాడీ టీచర్ విషయమై జఖూరాతో మాట్లాడి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా, గ్రామ సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల విషయాన్ని గ్రామస్థులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, సంబంధిత జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి అత్యవసర రోడ్డు భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు మరియు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు

# మహిళలు గొప్ప అద్భుతాలు సృష్టించి ఆర్థికంగా ఎదగాలి సర్పంచ్ ఔరాద శరణప్ప...




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక //కంగ్టి మండలం వడగం గ్రామంలో మహిళల కోసం పుట్టిన ఆలూర్ మహానందకు ఎన్ని కృతజ్ఞతలు చెప్పినా తక్కువే వడగం సర్పంచ్ ఔరాద శరణప్ప మహిళలు గొప్ప అద్భుతాలు సృష్టించి ఆర్థికంగా ఎదగాలి సర్పంచ్ ఔరాద శరణప్ప కంగ్టి మండలం వడగం గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన 30 రోజుల ఉచిత కుట్టు శిక్షణ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఔరాద శరణప్ప ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పూర్తి చేసిన మహిళలకు 50 శాతం సబ్సిడీపై కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు కుట్టు వృత్తిని ఉపాధిగా మార్చుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, జీవితంలో గొప్ప అద్భుతాలు సృష్టించాలని ఆకాంక్షించారు. తమ గ్రామంలో మహిళల అభివృద్ధికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని నిర్వహించినా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.30 రోజుల పాటు మహిళలకు నాణ్యమైన శిక్షణ అందించిన శిక్షకురాలు బాలమణికి, అలాగే గ్రామ మహిళలను సమీకరించి ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ స్వరాజ్య సంస్థ మండల కోఆర్డినేటర్ ఆలూర్ మహానందకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. "మహిళల కోసం పుట్టిన ఆలూర్ మహానంద గారికి ఎన్ని కృతజ్ఞతలు చెప్పినా తక్కువే" అని సర్పంచ్ ప్రశంసించారు.శిక్షణ పొందిన మహిళలను సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి, హారతి ఇచ్చి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రటరీ సంతోష్, గ్రామ పెద్దలు, బాలాజీ, శారదమ్మ, వివో లీడర్లు, గ్రామ మహిళలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నూతనంగా నియామకమైన ప్రిన్సిపాల్ కు గ్రామస్తుల సన్మానం



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 30 జూన్:మండలంలోని రహీంఖాన్ ఖాన్ పేట గ్రామంలో ని మోడల్ స్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గూడెల్లి ఆంజనేయులు ఇటీవల అదే కళాశాలలో ప్రిన్సిపాల్ గా బాధ్యతల స్వీకరించారు.ఈ సందర్భంగా రహీంఖాన్ పేట గ్రామస్తులు శాలువాతో సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిల్లవేని పరుశురాం, బత్తిని స్వామి, చేర్ల శ్రీనివాస్, ఉత్కం పరుశురాం, పెంకాసుల రమేష్, బత్తిని మహేందర్, రిపోర్టర్లు దొంతి సుధాకర్, కత్తి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుల దుహంకరణ సమాజానికి సవాళ్లు తాసిల్దార్ బాల్ లక్ష్మి




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట:చేగుంట మండలంలోని చిట్టోజీ పల్లిగ్రామంలో, మంగళవారం నాడు చేగుంట తహసిల్దార్ బల్ లక్ష్మి , సర్పంచ్ మద్ది నర్సిములు, , ఆధ్వర్యంలో గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు, తాసిల్దార్ మాట్లాడుతూ, ఎస్సీ కులస్తులను కులం పేరుతో దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు., విదేశీ చదువుల. కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, అన్నారు, ఈ కార్యక్రమం లో తహసీల్దార్ బల్ లక్ష్మి,, మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డెన్ రమేష్,గ్రామ సెక్రెటరీ, గ్రామ రెవిన్యూ ఆఫీసర్,సైదైయ్యా కానిస్టేబుల్ ,వార్డ్ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు రోస్టర్ అన్యాయంపై పోరాటానికి మద్దతు ఇవ్వాలి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కోరిన మాలమహానాడు నాయకులుజూలై 12 న భద్రాచలంలో నిర్వహించనున్న మాల, మాల ఉపకులాల మహా ర్యాలీ పోస్టర్లను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు ఎమ్మెల్యేను కలిసి, ఎస్సీ వర్గీకరణ అనంతరం అమలవుతున్న రోస్టర్ విధానం వల్ల మాల, మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వివరించారు. ఈ అన్యాయాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకునేలా తమ పోరాటానికి మద్దతు అందించాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే, జూలై 12న నిర్వహించే మాల మహా ర్యాలీని విజయవంతం చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌలరాజ్, జిల్లా ఇన్‌చార్జ్ దామల సత్యం, నాయకులు భయ్యన వీరబాబు, వరద సాయికుమార్ తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు